




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 15 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 140 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 15 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 140 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ



## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**తక్షణ సహాయ చర్యలకు సింద్దం కావాలి**

**సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్ట్14:**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

**తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి**

**మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి**

**19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి**

**బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ**

**ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం**



## కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

**46మృతదేహాలు లభ్యం**

**167మందిని కాపాడిన సహాయక సిబ్బంది**

**వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి**

**మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం**



శ్రీనగర్,ఆగస్ట్14:

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

**తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు**

**పోలీస్ శాఖ,టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి**

**హైదరాబాద్,ఆగస్ట్14:**

తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు



## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

**ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం**

**ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం**

**ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం**

**స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్**

**ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ**

**స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము**

న్యూఢిల్లీ,ఆగస్ట్14: స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు.

అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి



## భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

**మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు**

**నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక**



# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

న్యూఢిల్లీ,ఆగస్ట్14: ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు- తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది




ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

### భారీ వర్షాలతో జంటనగర
# జలాశయాలకు జలకళ

**హైదరాబాద్,ఆగస్ట్14:**

భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియల కు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు. దీంతో మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ ఉరకలెత్తుతోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్‌లోకి వరద రావడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. మూసీని అనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ ప్రవహిస్తోంది. మరోవైపు ముసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు.

## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ



హైదరాబాద్,ఆగస్ట్14: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళు ంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

నల్గొండ,ఆగస్ట్14:నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మా ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

## బేంగబజార్‌లో కుప్పకూలిన పురాతన భవనం

హైదరాబాద్,ఆగస్ట్14

: హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# నాణ్యతలేని ఆహారం అందిస్తున్న హైకింగ్









## ఫ్యామిలీ రెస్టారెంట్ కు 10,000 జరిమానా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నాణ్యత లేని ఆహార పదార్థాలు వడ్డిస్తున్న సాయిలీల రెసిడెన్సీ %ఽ% హైకింగ్ ఫామిలీ రెస్టారెంట్ కు గురువారం రామగుండం నగర పాలక సంస్థ పదివేల రూపాయల జరిమానా విధించింది..తనకు వడ్డించిన ఆహారం నాణ్య%శీ%గా లేదని ఒక వినియోగదారుడు నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కి గురువారం సాయంత్రం ఫోన్ ద్వారా సందేశం పంపించడంతో స్పందించిన ఆమె వెంటనే తనిఖీ చేయవలసిందిగా నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీకి వెళ్లిన నగర పాలక సంస్థ అధికారులు అక్కడ నాణ్య%శీ%గా లేని ఆహార పదార్థాలు గుర్తించి జరిమానా విధించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు

# రాష్ట్రంలో నడుస్తున్నది రాక్షస పాలన

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 14 అక్షరం న్యూస్**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు..పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతులకు మద్దతు తెలపడం బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా అని ప్రశ్నించారు..రాష్ట్రంలో నడుస్తున్నది రైతు పాలన కాదు రాక్షస పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రైతుల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టు చేయించడం ఏంటి..?రైతులను అక్రమంగా అరెస్టులు చేయడమే మీరు చెబుతున్న ఇందిరమ్మ రాజ్యమా అని అన్నారు నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# జాతీయ స్థాయి అవార్డు సాధించిన చిల్లపల్లి గ్రామపంచాయతీ

**- కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి చేతుల మీదుగా సత్కారం**

**-హాజరైన డిపిఓ వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శి**

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 14 అక్షరం న్యూస్**

గత సంవత్సరం ప్రతిష్టాత్మక జాతీయ పంచాయతీ అవార్డు అందుకున్న చిల్లపల్లి గ్రామపంచాయతీ, మంథని మండలం, పెద్దపల్లి జిల్లా, రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చింది. భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వశాఖ మరియు పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ సంయుక్తంగా దేశవ్యాప్తంగా అవార్డు సాధించిన పంచాయతీలకు చెందిన ఎన్నికైన ప్రతినిధులను సత్కరించేందుకు ఆహ్వానించింది.అయితే, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికైన సర్పంచ్‌లు లేకపోవడంతో, వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శులను ఆహ్వానించారు.ఈ క్రమంలో, ఆగస్టు 14వ తేదీన, భారత ప్రభుత్వ గౌరవనీయ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు న్యూ ఢిల్లీలో శ్రీ ఆర్. రామకిషోర్, పంచాయతీ కార్యదర్శి, చిల్లపల్లి గ్రామ పంచాయతీ, మంథని మండలాన్ని సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు ఈ జాతీయ సత్కారానికి ఆహ్వానితులయ్యారు.ఎంపికైన అధికారులు ఆగస్టు 15న న్యూ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం పొందారు. వారితో పాటు, శ్రీ వీర బుచయ్య, జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లి, నోడల్ ఆఫీసర్‌గా పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

**శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి**

రాష్ట్ర ప్రజలకు అధికారులకు అనాధికారులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు మీడియా మిత్రులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా పంద్రాగస్టు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్రివర్ణ పతాకంలోని మూడు రంగులు దేశ ఐక్యతను, ధైర్యాన్ని, శాంతిని సూచిస్తుంది. కాబట్టి అందరినీ ఐక్యం చేసుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే ఎలాంటి మతపరమైన బేధాలు, విద్వేషాలు ఉండవు. మతపరమైన రాజకీయాలకు మనం అందరం దూరంగా ఉండాలని కోరుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.



# మల్లాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనం కు భూమి పూజ

**మద్నూర్ /ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



డోంగ్లీ మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు. గురువారం రోజున మల్లాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు చేపట్టారు. వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కనీసం గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయక పోవడం వారి పాలనకు నిదర్శనం అనీ తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లి తక్షణమే గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన విధి విధానాలకు నిదర్శనం అనీ తెలిపారు. మల్లాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కొరకు నిధులు మంజూరు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం తో పాటు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఉమాకాంత్ పాటిల్, శశాంక్ పటేల్, మాజీ ఎంపీటీసీ బాలాజి పటేల్, లక్ష్మణ్ పటేల్ విలాస్ గైక్వాడ్, సంగ్రామ్ పటేల్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రమోద్, శెట్విర్ రాజు, సంతోష్, డైరెక్టర్ రామ గొండ, మాజీ సర్పంచ్ వీరేష్ గొండ, అమృత్వార్ శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జెమ్స్ మోడల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కృష్ణాష్టమి వేడుకల్ని పురస్కరించుకుని, పాలకుర్తి మండలంలోని జెమ్స్ మోడల్ స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన ఉట్టిగొట్టే కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాగూర్ కూడా పాల్గొని, పిల్లలతో కలిసి ఉత్సాహంగా సాంప్రదాయ వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తాయి. యువతలో సాంస్కృతిక, ధార్మిక విలువలు పెంపొందించేందుకు ఇవి మాధ్యమంగా నిలుస్తాయి," అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**అత్యవసర మయితేనే బయటకు రావాలి**

**జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 14 :**

భారీ వర్షాలను దృష్టి లో పెట్టుకొని వాతావరణ శాఖ చేసిన భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం రఘునాథపల్లి మండలంలోని బానాజి పేట, రఘునాథపల్లి లలో పర్యటించారు.వరద తో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలను పరిశీలిస్తూ తహసీల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిథిల భవనాల్లో, మట్టి ఇండ్లలో, రేకుల షెడ్ లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు సోకకుండా, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, ప్రాణ ఆస్తి నష్టం జరగనీయరాదని అన్నారు.వర్షాలకు తడిసిన కరెంట్ స్తంభాలు తాకరాదని, వాగులు దాటరాదని తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 24/7 ఏర్పాటు చేయడం జరిగిందని,విపత్కర పరిస్థితులల్లో కంట్రోల్ రూమ్ నెంబర్ కు 9052308621 సమాచారం అందించాలని. తెలిపారుకలెక్టర్ వెంట తహసీల్దార్ ఫణి కిషోర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన కాంట్రాక్టర్లు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ జన్మదినం సందర్భంగా స్థానిక కాంట్రాక్టర్లు తేజ, కృపాకర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్కూల్, శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, కుర్చీలు, బెంచీలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, విద్యా అభివృద్ధే దేశ భవిష్యత్తుకు బలం అని, పిల్లల ముఖాల్లో చిరునవ్వే అసలైన ఆనందమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. నిర్వాహకులు సమాజ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-వారం రోజులలో రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి**
**-పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతంకు పైగా ఉండాలి**
**-యూడిఐఎస్ఈ. పోర్టల్ వివరాలు 10 రోజులలో అప్ డేట్ చేయాలి**
**-ప్రణాళికాబద్ధంగా పీఎం శ్రీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి**
**-ప్రతి నెలా 4వ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి**
**-విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం, ఆగష్టు 14 (అక్షరం న్యూస్)**

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. యూడిఐఎస్ఈ వివరాల నమోదు, ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, మధ్యాహ్న భోజనం, బ్యాగ్ లెస్ డే నిర్వహణ, కేజీబీవి, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ గైడ్ లైన్స్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయులు శ్రద్ద పెడితే కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించవచ్చని అన్నారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, వివిధ హెడ్ క్రింద నిధులు మంజూరు చేసినప్పటికీ చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అపరిశుభ్రత, నిరుపయోగంగా ఉన్న పాత సామాన్లు కనిపిస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఏక రూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ లకు మెమో జారీ చేయాలని అన్నారు. వారం రోజులలో నోట్ బుక్స్, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాల, ఏక రూప దుస్తుల పంపిణీ పూర్తి చేయడంతో పాటు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఎఫ్ఆర్ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. పాఠశాలలకు పిల్లలు సరిగ్గా హాజరు కాకపోతే సిలబస్ సకాలంలో పూర్తి కావడానికి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతం పైగా ఉండాలని అన్నారు. జిల్లాలో కొంతమంది విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్. లో రిజిస్టర్ కాలేదని, వీరి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే ఉపాధ్యాయుల జాబితా అందించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. యూడిఐఎస్ఈ పోర్టల్ లో పాఠశాలకు సంబంధించిన వివరాలు వంద శాతం అప్ డేట్ చేయాలని అన్నారు. పోర్టల్ లో త్రాగునీటి సరఫరా లేని పాఠశాలల వివరాల ప్రకారం క్రాస్ చెక్ చేసి 10 రోజుల్లో వివరాలు అందించాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టాయిలెట్స్ ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరా లేదని పోర్టల్ లో నమోదయిందని, ఆ వివరాలు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలు, శిధిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని, ఆధార్ కార్డు లేని పిల్లలకు మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తప్పనిసరిగా అపార్ జనరేట్ కావాలని, దీనికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు గైడ్లైన్స్ జారీ చేయాలనీ కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే అదనపు కంప్యూటర్లను ప్రొక్యూర్ చేసి అందిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 56 వేలకు పైగా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ఉన్న 236 పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని అన్నారు. జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలోని స్టాఫ్ ను జిల్లాలో అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిరుపయోగంగా ఉన్న పాత ఫర్నిచర్, ల్యాబ్ సామాగ్రినీ పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. పాఠశాలలో రెగ్యులర్ గా శ్రమదానం నిర్వహించాలని అన్నారు. పీఎం శ్రీ నిధులను పాఠశాలలు సమర్థవంతంగా వాడుకోవాలని అన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పన, క్రీడలు ఆడేందుకు సామాగ్రి ప్రొక్యూర్మెంట్ మొదలగు అవసరాలకు వినియోగించాలని అన్నారు. పక్కా ప్రణాళికతో పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఇస్రో స్టేషన్ పరిశీలనకు టూర్ పంపే విధానం ప్లానింగ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ఎంపికకు పాటించాల్సిన పద్ధతి పై గైడ్ లైన్స్ తయారు చేయాలని అన్నారు. విద్య అనేది తరగతి గదులలోనే కాకుండా మొక్కలు పెంపకం, అనర్గళంగా మాట్లాడటం, డిబేట్ లలో పాల్గొనడం, క్రీడలు ఆడటం, పాటలు పాడటం వంటి అనేక రకాలుగా ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇకనుంచి ప్రతి నెల 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా నిర్వహించాలని, ఆ రోజు స్పోర్ట్స్, డిబేట్, పాటలు పాడటం, మొక్కల పెంపకం, మాక్ అసెంబ్లీ పిల్లలతో ఏర్పాటు చేయడం, పిల్లలు సరదాగా గడిపేలా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగపద్మజ, ఎంఈఓ లు, సిఆర్.పిలు, ఎంఐఎస్. కో ఆర్డినేటర్ లు, ఏఎంఓ., సిఎంఓ., ప్లానింగ్ కోఆర్డినేటర్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు



**మంత్రులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల**
**-వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల**
**-భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు**

**ఖమ్మం, ఆగష్టు 14 (అక్షరం న్యూస్)**

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపాల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు, పాలేరు, వైరా, లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, ప్రమాదకర స్థితిలో లేవని అన్నారు. పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్, పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్టంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడిన చోట యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యా%శీ%డం గా చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎం. వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పాలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి





**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**
**-ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, ఆగష్టు 14 (అక్షరం న్యూస్)**

ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు.

రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, ఆగష్టు 14 (అక్షరం న్యూస్)**

గిరిజన గ్రామాలలో భారీ వర్షాల నేపథ్యంలో మారుమూల ప్రాంత గిరిజనులందరూ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి మీ పిల్లలను వాగులు వంకల వైపు వెళ్లకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలో అక్కడ నివసిస్తున్న గిరిజన ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని, భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదన్నారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల కూడా దాటడానికి సాహసించకూడదని,

తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని కాచి వడబోసిన మంచినీటినే తాగాలని, పరిసరాల ముందు నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని, విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రసవం సమీపించిన గిరిజన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల పట్ల హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఎవరు వారి ఇన్స్టిట్యూషన్ పరిధిలోని వాగులు వంకలకు వెళ్లకుండా చూడాలని ఇన్స్ ట్యూషన్ల లలో పరిశుభ్రత పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**ఖమ్మం, ఆగష్టు 14 (అక్షరం న్యూస్)**

లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వివేకానంద విద్య సంస్థలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్టు 14, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద విద్య సంస్థలలో గురువారం రోజు ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణ తో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో విద్య సంస్థల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ , డైరెక్టర్లు భూసారపు రవీందర్, ఉమారాణి, సుజాత,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల చౌక ధరల దుకాణ వ్యాపారి లేంకల పెల్లి అన్నపూర్ణ–భాస్కర్ కూతురు అయిన అమూల్య వెడ్స్–నవీన్ వివాహ మహోత్సవానికి హరిహర గార్డెన్ లో గురువారం హాజరై శుభాకాంక్షలు తెలిపి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లుగా చల్లగా ఉండాలని దీవించిన కేసముద్రం బి ఆర్ ఎస్ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీర్, జాటోతు హరీష్ నాయక్, వీరు నాయక్, గొట్టం లక్ష్మీనారాయణ,గొట్టం సుభాష్, మంచన శ్రీనివాస్, డోజర్ వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్,జై కే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వేస్ట్ బహిరంగ ప్రదేశాల్లో వేసిన ఆస్పత్రులకు జరిమానా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు గురువారం తనిఖీలు చేసి హానికర చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసిన వైద్య సంస్థలకు జరిమానా విధించారు. ప్రమాదకరమైన బయో మెడికల్ వేస్ట్ ను బయట పడవేసిన లక్ష్మీ నగర్ లోని శ్రీ అదితి హాస్పిటల్ కు ఒక లక్ష రూపాయలు , సత్యం హాస్పిటల్ కు యాభయ్ వేల రూపాయలు , వెంకట సాయి క్లినికల్ లాబ్ కి పది వేల రూపాయలు జరిమానా విధించారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గంగా నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి బయట పడ వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని , నిషేధిత ప్లాస్టిక్ సంచులు , డిస్పోజబుల్ గ్లాసులు వాడవద్దని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగిస్తున్నా, చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసినా జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్లు సంపత్ , అశోక్ , సోమేశ్వర్ , ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాసులపల్లి ట్రినిటీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 14 అక్షరం న్యూస్**
కాసులపల్లి ట్రినిటీ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణులుగా, గోపికలుగా వేషధారణలతో బృందగీతాలు శ్రీకృష్ణుడి చిలిపి చేష్టలతో నృత్యాలు చేసి పలువురిని అలరింపజేశారు ఈ కార్యక్రమంలో ఏం భూదేవి, కే. మౌనిక, సౌందర్య, శ్యామల, కే.రామస్వామి, ఏ సతీష్ కుమార్, అవినాష్, ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతంని విద్యార్థులకు వివరించారు అనంతరము విద్యార్థిని విద్యార్థులు ఉట్టి పండుగను ఉట్టి కొట్టి బహుమతులను గెలుచుకున్న చిన్నారులు కె. అభిరామ్, రేవంత్, విష్ణు శరత్ కుమార్ గెలుచుకోగా వారిని తోటి విద్యార్థులు అధ్యాపకులు అభినందించారు

# యువతకి ఆదర్శం సుందరి మౌనిక సేవాభావం కలిగి ఉండటం అభినందనీయం

## వనవాసీ ప్రశిక్షణ టోలీ సభ్యులు కొరివింద రామచంద్రయ్య





**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 14/ అక్షరం న్యూస్/ట**
ఉద్యోగం పొందిన మొదటి నెలలోనే పేద విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అభినందనీయంమని ఇంతటి మహత్కార్యంకు వడిగట్టిన సుందర మౌనిక యువత కే ఆదర్శనీయమని అఖిల భారతీయ వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రశిక్షణ టోలీ సభ్యులు కొరివింద రామచంద్రయ్య అన్నారు. చర్ల మండలం జిపి పల్లి గ్రామానికి చెందిన సుందర పెద్దిరాజు లక్ష్మి దంపతుల కుమార్తె మౌనిక ఇటీవల ఇండియన్ బ్యాంక్ లో ఆర్ డి వో గా ఉద్యోగం పొందింది. తన మొదటి వేతనం నుంచి 20 వేల నగదును వెచ్చించి వనవాసీ విద్యార్ది నిలయంలో ఒక విద్యార్థిని దత్తతకు తీసుకొంది. ఇలా మూడేళ్ల పాటు ఏడాదికి రూ. 20 వేల చొప్పున విద్యార్థి చదువుల కొరకు నగదును అందజేస్తాన్నాని ఆమె అన్నారు. గురువారం వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నగదు కు సంబంధించిన పత్రాన్ని మౌనిక ఆమె తండ్రి పెద్దిరాజు వనవాసీ అఖిల భారతీయ ప్రశిక్షణ సభ్యులు రామచంద్రయ్య కు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే గొప్ప మనసును చాటిన మౌనిక యువతీ యువకులకు ఆదర్శప్రాయంగా నిలచారని అభినందించారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థుల చదువులకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. యువత జీవితం చదువులతోనే ముడిపడి ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఒక్కరు చదువుకొని ఉన్నత స్దితికి చేరుకుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్ధికంగా స్దితిమంతులవుతారని వెల్లడించారు. నిలయ కమిటీ సభ్యుల పనితీరు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేద విద్యార్థుల చదువులను ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టడం అబినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం ఇటువంటి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్ నరసింహారావు, ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సంఘటనా కార్యదర్శి కోరెం రామారావు, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు పాశికంటి శ్రీదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి కారం శేఖర్ సున్నం రాజేష్ పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం గోదావరిఖని వన్ టౌబ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గోన్నారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు

## ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలి

## గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -14 అక్షరం న్యూస్**
నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సెర్ప్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్.పి.ఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని, ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆగస్టు 26న విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోనే నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. న్యాక్ ద్వారా సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రాఫీ, డబ్బింగ్ వాయిస్ ఓవర్, సౌండ్ రికార్డింగ్ , నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ ఎంపీ



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ విలేజీ కేసముద్రం చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు కముటం శ్రీనివాస్ సోదరుడు ఇటీవల స్వర్గస్థులవగా చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత వీరి వెంట భారాస నాయకులు నీలం దుర్గేష్,సట్ల వెంకన్న,వీరు నాయక్,శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# ఇండ్లు లేని వితంతువులకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### జల్లే జయరాజు సిపిఎం పార్టీ, మున్సిపాలిటీ శాఖ కార్యదర్శి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో సిపిఎం పార్టీ మున్సిపల్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ పర్యటించిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది కానీ అర్హులైన వితంతువులకు,వికలాంగులకు ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని అన్నారు. ఎన్టీఆర్ నగర్లో దాసరి స్వరూప వైఫ్ ఆఫ్ కృష్ణమూర్తి (లేట్) గత ఐదు సంవత్సరాల క్రితం స్వరూప భర్త చనిపోవడమైనది.వారికి ఉన్న పెంకుటిల్లు మొత్తం వర్షాలకు కూలిపోయిన సందర్భంలో వేరే చోట కిరాయికి ఉండడమైనది. కానీ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఇలాంటి వారికి మొదటి విడతలో ఇల్లు సాంక్షన్ కాకపోవడం బాధాకరమని వాపోయారు. అదేవిధంగా నిరుపేదలకు ఇంటి నెంబర్లు లేక చాలామంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్పందించి అర్హులైన వారందరికీ ఇంటి నెంబర్లు ఇవ్వాలని,వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఇంటి పిల్లర్లు నిర్మించుకున్న వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేసినారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి చే ఆమోదింప చేయాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగింది, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం అసెంబ్లీ తీర్మానం చేసింది.తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి 8మంది ఎంపీలు గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారు,బీసీ ని ముఖ్యమంత్రి చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన బిజెపికి,బీసీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి తో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని రాబోయే రోజుల్లో పోరాటాలు ఉద్ధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, కావటి నర్సయ్య, జల్లే జయరాజు, మోడెం వెంకటేశ్వర్లు,నీరుటి జలంధర్,తాడబోయిన శ్రీశైలం,అల్లుగొండ సావిత్ర,జాటోత్ వెంకన్న,సోమరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పట్టిష్ట చర్యలు

### ... రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల

### భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి






**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 14: అక్షరం న్యూస్**
వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని లిరాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత లిజిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి కరుణాకర్లి తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. లిలిసిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.
రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 16న జరగవలసిన ఐఎఫ్టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు సెప్టెంబర్ 13 14 వాయిదా

### శివారపు శ్రీధర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :-**
భారీ వర్షాల కారణంగా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించినందున రాష్ట్రవ్యాప్తంగా వచ్చే కార్మిక సంఘ నాయకులు రాకపోకలకు ఇబ్బంది అవుతున్నందున 13 సాయంత్రం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఆఫీస్ బ్యారేజ్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొని కేసముద్రం ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతం కార్మిక సెంటర్ అయినందున క్లాసులను విజయవంతంగా నిర్వహించుకోవాలంటే ఈ వర్షాల కారణంగా నిర్ణయించుకోలేము అని భావించి తిరిగి సెప్టెంబర్ 13 14వ తేదీన ఇదే కేసముద్రం మండలం హరిహర గార్డెన్ లో జరపతలపెట్టినామని తెలియజేస్తూ ఇప్పటికే క్లాసుల నిర్వహణ కోసం సహకరించినటువంటి వ్యాపార వర్గాలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ క్లాసులు తిరిగి 13 14 సెప్టెంబర్ లో ఉంటాయని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్,జిల్లా నాయకులు భూక్య రాము లు పాల్గొని ప్రకటించారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -14 అక్షరం న్యూస్**
**స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలకు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.25 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు . ఉదయం 9.33 నుంచి 9.45 వరకు గౌరవ వందల స్వీకారం, పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాస్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -14 అక్షరం న్యూస్‌బీ**

విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.



టి.ఎస్.ఎం.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు.అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీ.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి. ఈ.ఈ.అశోక్ కుమార్, టీ.ఎస్.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ, ఏ.ఈ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 14/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలంలో ఎరువుల దుకాణాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలలో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది. వారు స్టాక్ రిజిస్టర్,బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోడం బ్యాలెన్స్,స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియా ను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు .రైతు లకు పిఓఎస్ మిషను మరియు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్ జిరాక్స్ ద్వారా మాత్రమే యూరియాను,ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు.నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు సూచించారు.ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని వారు సూచించారు.నానో యూరియా మీద రైతులకు అవగాహన కలిగించినారు. పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు.దఫాల వారీగా యూరియా వస్తున్నందున రైతులు ఎవరూ అధైర్య పడొద్దని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీ భర్తకు ఈడీ షాక్.. కేసులో రాబర్ట్ వాద్రాపై ఛార్జ్‌షీట్ దాఖలు..

**న్యూఢిల్లీ- అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఈడీ షాక్ ఇచ్చింది. గుర్‌గ్రామ్ భూముల కొనుగోలు కేసులో వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలుసార్లు వాద్రాను విచారించిన ఈడీ.. ఎట్టకేలకు ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఈ ఛార్జ్‌షీట్ దాఖలైంది. వాద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని వేరే సంస్థ నుంచి కేవలం 7.5 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్‌ఎఫ్ కంపెనీకి సుమారు రూ.58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అక్రమ మార్గంలో రాబర్ట్ వాద్రా 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు ఆయన్ని ఈడీ విచారించింది. హర్యానాలో హుడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. 2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ కేసుకు సంబంధించి 2018లో వాద్రాపై ఎఫ్ఐర్ నమోదైంది. వాద్రాతో పాటు అప్పటి హర్యానా సీఎం భూపేందర్ సింగ్ హుడా సహా డీఎల్‌ఎఫ్ కంపెనీలను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఈ కేసును కక్షపూరితంగా పెట్టారని.. భూమికి సంబంధించి ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని వాద్రా చెప్పారు. గాంధీ కుటుంబ వ్యక్తిని కావడం వల్లే అక్రమకేసును నమోదు చేశారని ఆరోపించారు.

## ఇంట్లో స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజులోనే రూ. 1 లక్ష 70 వేల విద్యుత్ బిల్లు..



సాధారణంగా ఎవరైనా కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకున్నప్పుడు దాదాపు నెల రోజుల తర్వాత బిల్లు వస్తుంది. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వీడియోలో ఒక వ్యక్తి కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన ఒక రోజు తర్వాత తనకు వచ్చిన విద్యుత్ బిల్లును చూసి నివ్వెరపోతున్నారు. విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసిన మరుసటి రోజు బిల్లు రావడమేంటని ఆశ్చర్యపోతున్నారు. ఆ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాల రూ.1.70 లక్షలు. ఆ వ్యక్తి తనకు వచ్చిన విద్యుత్ బిల్లు వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేయగా, తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

మీటర్ అమర్చిన మరుసటి రోజే రూ.1.70 లక్షల బిల్లు:విద్యుత్ బిల్లులకు సంబంధించి సోషల్ మీడియాలో ఇలాంటి అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అక్కడ ప్రజలు అధిక ఛార్జింగ్ గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ ఈ రోజుల్లో వైరల్ అవుతున్న వీడియో చూసిన తర్వాత ఇది అధిక ఛార్జింగ్ కంటే మరి ఎక్కువ. వేలల్లో కాదు.. లక్షల్లో బిల్లు రావడం షాక్‌కు గురి చేసిందని సదరు ఇంటి యజమాని చెబుతున్నాడు.

## తుపాకులతో హాస్పిటల్‌లోకి చొరబడిన ఐదుగురు వ్యక్తులు..

బీహార్‌లో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. పాట్నాలో పరాస్ ఆస్పత్రిలోకి చొరబడిని ఐదుగురు వ్యక్తుల గ్యాంగ్ హాస్పిట్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని దారుణంగా కాల్చి చంపారు. మృతుడు బక్సర్ జిల్లాకు చెందిన చందన్ మిశ్రా ఇటీవలై జైలు నుంచి బెయిల్‌పై విడుదలై హాస్పిట్‌లో చికిత్స పొందుతుండగా హత్యకు గురయ్యాడు.వరుస హత్యలతో అట్టుడుకుతున్న బిహార్‌లో మరో మర్డర్ జరిగింది. రాజధాని పాట్నా లోని పారస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్‌స్టర్ చందన్ మిశ్రాను ప్రత్యర్థులు కాల్చిచంపారు. ఐదుగురు దుండగులు,ఐదు తుపాకులు , 50 సెకన్లలో చందన్ మిశ్రాను కాల్చి చంపి పరారయ్యారు. బక్సర్ జిల్లాకు చెందిన మాఫియా డాన్ చందన్ మిశ్రాపై 10 మర్డర్ కేసులు ఉన్నాయి. పారస్ ఆస్పత్రి %×జఖ%లో చికిత్స పొందుతున్న చందన్‌ను ఐదుగురు ప్రత్యర్థులు కాల్చి చంపారు.కాల్పుల దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి.17 రోజుల్లో బిహార్‌లో 46 హత్యలు జరగడం తీవ్ర సంచలనం రేపుతోంది. ఆస్పత్రి లోని రూమ్ నెంబర్ 209లో ఈ మర్డర్ జరిగింది. బాగల్పూర్ జైల్లో ఉన్న చందన్ మిశ్రాను చికిత్స కోసం కొద్దిరోజుల క్రితం ఆస్పత్రికి తరలించారు. బీజేపీ నేతల గోపాల్ ఖేమ్కాతో పాటు పలువురిని కాల్చి చంపిన ఘటనలు బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని నితీష్ సర్కార్‌పై విపక్షం మండిపడుతోంది. సినిమా స్టయిల్లో గ్యాంగ్‌స్టర్ చందన్‌మిశ్రా మర్డర్ జరిగింది. తాపీగా ఒకరి తరువాత ఒకరు షూటర్స్ ఆస్పత్రి లోని %×జఖ%లో ఉన్న రూమ్ నెంబర్ 209కి వచ్చారు. చందన్ మిశ్రాపై బుల్లెట్ల వర్షం కురిపించారు. బిహార్ జంగిల్‌రాజ్‌లా మారిందని ఆర్జేడీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చందన్ మిశ్రా ఎన్నోహత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నారని పోలీసులు వెల్లడించారు.

## ఉద్యోగం వదిలి వచ్చి పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయణం..

ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. కట్టు తప్పిన కన్నకూతుర్ని క్షణికావేశంలో తల్లిదండ్రులు గొంతునులిమి చంపేశారు. అనంతరం తేరుకున్న తల్లిదండ్రులు జరిగిన ఘోరానికి కన్నీటి పర్యంతమయ్యారు. అనుకోకుండా జరిగిన ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు కూతురు ఆత్మహత్య చేసుకుందని నమ్మబలికారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. అప్పటికే వివాహమైన వ్యక్తితో సంబంధం పెట్టుకున్న తమ కూతుర్ని మందలించినా ఫలితం లేకపోవడంతో ఆవేశంలో గొంతునులిమితే అది కాస్తా మరణానికి దారితీసిందని తల్లిదండ్రులు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీ 1వ లైన్‌లో కన్న కూతుర్ని తల్లిదండ్రులు గొంతునులిమి చంపేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 15వ తేదిన రాత్రి పది గంటల సమయంలో ఈ దారుణం చోటు చేసుకుంది. అనంతరం తమ కూతురు ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించి విఫలమయ్యారు. పోలీసుల విచారణలో తామే కూతురి గొంతునులిమి హత్య చేసినట్టు తల్లిదండ్రులు ఒప్పుకున్నట్టు ఒంగోలు తాలూకా సిఐ విజయ్‌కృష్ణ తెలిపారు.

పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయనం.. నివాసం ఉంటున్న పల్నాటి రమేష్, లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురికి పెళ్ళి చేశారు. చిన్న కుమార్తె 23 ఏళ్ళ అనూష



డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు సంస్థలో కొన్నాళ్ళు ఉద్యోగం చేసింది. కొంతకాలంగా తల్లిదండ్రులతో కలిసి ఇంటి దగ్గరే ఉంటోంది. ఈ క్రమంలో ఎదురింట్లో ఉంటున్న ఓ పెళ్ళైన వ్యక్తితో ప్రేమలో పడింది. ఇది తెలుసుకున్న తల్లిదండ్రులు అనూషను మందలించారు. పెళ్లైన వ్యక్తిని తమ కూతురి జోలికి రావద్దంటూ హెచ్చరించారు. అయినా అనూష అదే వ్యక్తిని తిరిగి కలుసుకుంటుందని తెలుసుకుని ఈనెల 15వ తేది రాత్రి 10 గంటల సమయంలో మందలించారు. ఈ క్రమంలో అనూషకు తల్లిదండ్రులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు క్షణికావేశానికి గురై అనూష గొంతు నులిమారు. ఈ పెనుగులాటలో అనూష ఊపిరి ఆగిపోయింది.

ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం. కూతురు చనిపోవడంతో భయపడిపోయిన తల్లిదండ్రులు అనూష ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించారు. అదేరోజు రాత్రి 11 గంటలకు చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకున్నట్టు వేలాడదీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కూతురి మరణంపై తల్లిదండ్రులు పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో లోతుగా దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల విచారణలో తామే గొంతునులిమి తమ కూతురిని చంపినట్టు తల్లిదండ్రులు ఒప్పుకున్నారని ఒంగోలు తాలూకా సిఐ విజయ్‌కృష్ణ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మందుబాబులు బీ కేర్‌ఫుల్..

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

నగరంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడమేనని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడిపే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు.

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే బుధవారం హైదరాబాద్‌లోని మింట్? కాంపౌండ్? ప్రాంతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ స్పెషల్? డ్రైవ్?లో నగర ట్రాఫిక్? జాయింట్? సీపీ జోయల్? డేవిస్ సైతం? పాల్గొని డ్రంక్ అండ్ డ్రైవ్‌లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, మందుబాబులను పట్టుకునేందుకు? సిటీ ట్రాఫిక్? పోలీసుల ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక డ్రంక్? అండ్? డ్రైవ్? తనిఖీసు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ప్రమాదాల నివారణకు చర్యలు..డ్రంక్ అండ్? డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో నగరవాసులు ఉన్నారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యల కారణంగా రాత్రి పూటల్లో ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ కొందరు పగటి పూట కూడా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని ఆయన వివరించారు. అయితే, గత జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పట్టుబడ్డారని ఆయన తెలిపారు




ఇదొక్కటే కాదు ఇలా మొత్తం 35 మంది పాఠశాల బస్సు డ్రైవర్లు ఈ తనిఖీల్లో పట్టుబడటం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన వివరించారు.ఈ క్రమంలోనే డ్రంక్? అండ్? డ్రైవ్? వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోనే డేటైంలో కూడా ఈ తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా.. వాహనాల రద్దీ తక్కువగా ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీటితో పాటు ఇలాంటి కేసులను తగ్గించేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపడతామన్నారు.

మైనర్లు డ్రైవింగ్‌లో దొరికితే.. 25 ఏళ్ల వరకు నోలైసెన్స్.. మరోవైపు మైనర్?లు డ్రంక్ ఎండ్ డ్రైవ్?లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్?పై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఆయన తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా ఇప్పటి వరకు సుమారు 4,500 మైనర్ డ్రైవింగ్ కేసులను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. 2,800 వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆర్టీవో అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. 863 వాహనాల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశామన్నారు. మైనర్ డ్రైవింగ్?లో పట్టుబడితే వాళ్లకు 25 ఏళ్ల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఇప్పటివరకు సుమారు 30వేల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని.. అందులో వెయ్యి మందికి పైగా జైలుకి వెళ్లి వచ్చారని ట్రాఫిక్ సీపీ వెల్లడించారు.

ఒకప్పుడు ఆపరేషన్ అంటే కత్తులు, కటార్లతో పెద్ద కోతలు పెట్టి మరీ చేయాల్సి వచ్చేది. సర్జరీ అవసరమైన చోట ఆ శరీర భాగంపై కోతపెట్టి లోపలి అవయవాలను సరిచేసే వాళ్లు. కానీ, అధునాతన వైద్యరంగం సంక్లిష్టత లేని సర్జరీలను ఆవిష్కరిస్తున్నది. ఈ క్రమంలో వచ్చిందే లాపరోస్కోపిక్ సర్జరీ. ఇప్పుడు దీనికన్నా ఆధునికమైన రోబోటిక్ సర్జరీలు వచ్చేశాయి. కిడ్నీలకు (మూత్రపిండాలు) సంబంధించిన సమస్యల్లో కూడా రోబోలు చకచకా సర్జరీలు చేసేస్తున్నాయి. అంతే కాదు ఆపరేషన్ చేసేది రోబోనే అయినప్పటికీ అంతా డాక్టర్ నియంత్రణలోనే జరిగిపోతుంది. పైగా రోబోటిక్ సర్జరీలు చాలా కచ్చితత్వంతో, అతి తక్కువ రక్తస్రావంతో అయిపోతాయి. ఈ నేపథ్యంలో కిడ్నీ సమస్యల్లో సర్జరీల పనితీరు గురించి

# రోబోటిక్స్ గాటు వేయదు.. లేటు



వైద్యరంగంలో ఎన్ని మార్పులు వచ్చినా రోగి భద్రతే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. మెరుగైన వైద్యాన్ని, సౌకర్యవంతంగా, సురక్షితంగా అందించే దిశగా నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. వాటి ఫలితమే రోబోటిక్ సర్జరీ. మొదట్లో సర్జరీ అంటేనే పెద్ద కోత పెట్టి చేసే ఓపెన్ సర్జరీయే. గుండె, ఊపిరితిత్తులకు సంబంధించినవైతే ఛాతీ తెరిచి ఆపరేషన్ చేయాల్సి వచ్చేది. పొట్టలో అవయవాల సమస్యలకైతే పొట్టపై గాటు పెట్టాల్సిందే! కానీ, లాపరోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పెద్ద కోత అవసరం లేకుండా, మూడు నాలుగు రంధ్రాలు మాత్రమే పెట్టి చేసే 'కీహోల్ సర్జరీ' రోగులకు వరమైంది. కిడ్నీకి సంబంధించిన ఆపరేషన్లకు కూడా లాపరోస్కోపీ చేసేవాళ్లు. అయితే లాపరోస్కోపిక్ సర్జరీల్లో ఉండే లోపాలు కూడా లేని సాంకేతికత రోబోటిక్ సర్జరీ.

## లాపరోస్కోపిక్ సర్జరీ..


లాపరోస్కోపీ అందుబాటులోకి వచ్చిన తర్వాత శరీరానికి కోతల బాధ తప్పింది. కత్తుల గాట్లు లేకుండా చిన్న చిన్న రంధ్రాలతో లోపలికి కెమెరా, లాపరోస్కోపిక్ పరికరాన్ని పంపి సర్జరీ చేయవచ్చు. లోపలి అవయవాలను తెర మీద స్పష్టంగా చూస్తూ సర్జరీ చేయవచ్చు. లాపరోస్కోపిక్ పరికరం 2డి విజన్‌ను కలిగి ఉంటుంది. అందువల్ల లోపలి అవయవాలను 2 డైమెన్షనల్‌గా చూపిస్తుంది. కోత ఉండదు. కేవలం ఒక్క సెంటీమీటర్ రంధ్రం పెడితే చాలు. ఇలాంటి రంధ్రాలు మూడు నాలుగు చేస్తారు. పెద్ద గాట్లు ఏమీ ఉండవు కాబట్టి ఆపరేషన్ సమయంలో జరిగే రక్తం నష్టం చాలా తక్కువగా ఉంటుంది. లాపరోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేయించుకుంటే హాస్పిటల్లో మూడు నాలుగు రోజులుంటే చాలు.ఆ తర్వాత తొందరగా కోలుకుంటారు. అయితే, కొన్ని ప్రొసీజర్లను లాపరోస్కోపీలో చేయడం చాలా కష్టం. ఉదాహరణకు రీకన్‌స్ట్రక్టివ్ ప్రొసీజర్లను లాపరోస్కోపీ ద్వారా చేయడం కష్టం. మూత్రనాళం బ్లాక్ అయినప్పుడు దాన్ని కత్తిరించి అడ్డు తీసేసి మళ్లీ కలపాల్సి ఉంటుంది. అయితే, లాపరోస్కోపీలో కుట్లు వేయడం కష్టం అవుతుంది. ఇలాంటప్పుడు ఓపెన్ చేసి సర్జరీ చేయాల్సి వచ్చేది. అదేవిధంగా కిడ్నీలో ట్యూమర్ ఉంటే కణితి వరకే తీసేసి మిగిలింది కుట్లు వేయాలి. ఇది లాపరోస్కోపీతో కష్టం. దీనికి ఎంతో నైపుణ్యం అవసరం. ఎంతో అనుభవం కావాలి. స్థూలకాయం ఉన్నవాళ్లలో కూడా ఆపరేషన్ లాపరోస్కోపీతో కష్టమవుతుంది.

## రోబోటిక్ సర్జరీ..

రోబోతో చేసే సర్జరీకి డాక్టర్ చేతులు అవసరం లేదు. రోబో చేతులతోనే సర్జరీ చేయిస్తారు. తెరమీద లోపలి అవయవాలను చూస్తూ రోబో పరికరాన్ని ఎటువైపు ఎలా తిప్పాలనేది డాక్టర్ కంట్రోల్ చేస్తుంటారు. అందుకు అనుగుణంగా రోబో చేతులు చకచకా ఆపరేషన్ చేసేస్తుంటాయి. రోబోటిక్ సర్జరీకి కూడా పెద్ద కోత పెట్టాల్సిన అవసరం లేదు. దీనికి కూడా లాపరోస్కోపీ లాగానే ఒక్క సెంటీమీటర్ రంధ్రాలు మూడు నాలుగు వేయాలి. రోబోటిక్ సర్జరీ చేయడానికి పెద్దగా స్కిల్స్ అవసరం లేదు. టెక్నాలజీ తెలిసి, కొద్దిగా అనుభవం ఉంటే చాలు. లాపరోస్కోపీ ద్వారా చేయలేని సర్జరీలను రోబోతో చేయొచ్చు.రోబో యంత్రానికి 3డి విజన్ ఉంటుంది. అందుకే లోపలి అవయవాలను 3 డైమెన్షనల్‌గా చూడవచ్చు. ఓపెన్ సర్జరీలో డాక్టర్ తన చేతులతో చేసినట్టు ఇక్కడ రోబో చేతులతో చేయించవచ్చు. మన చేతులను గుండ్రంగా తిప్పగలిగినట్టుగానే రోబో చేయిని కూడా 360 డిగ్రీలలో తిప్పవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే మనుషుల చేయి కన్నా కూడా బెటర్. అప్పుడప్పుడు చేయి వణికి అటు ఇటు కదిలిపోవచ్చు. కానీ, రోబో చేయి వణకదు. లాపరోస్కోపీలో అయితే ఒకరు కెమెరా పట్టుకుని ఉండాలి. ఇందులో రోబో యంత్రానికే కెమెరా అమర్చి ఉంటుంది. లోతుగా ఉండే భాగాలకు చేసినప్పుడు కూడా సర్జరీ సులువు అవుతుంది. స్థూలకాయులకు కూడా చాలా సులువుగా కిడ్నీ సర్జరీలను చేయొచ్చు.

### బ్లాడర్ క్యాన్సర్..

మూత్రాశయంలో (బ్లాడర్) క్యాన్సర్ ఉన్నప్పుడు దాన్ని సర్జరీ ద్వారా తీసేయాల్సి వస్తుంది. ఇలా బ్లాడర్‌ను తొలగించినప్పుడు రకరకాల పద్ధతుల ద్వారా బ్లాడర్ లాంటి నిర్మాణాన్ని తయారుచేస్తారు. ఈ సర్జరీకి రోబోటిక్స్ బాగా ఉపయోగపడుతుంది. బ్లాడర్‌ను తీసేసిన తర్వాత మూత్రనాళాన్ని పేగుకు కలుపుతారు. కొన్నిసార్లు పేగులోపలే ఒక సంచిలాంటి నిర్మాణాన్ని అమరుస్తారు. ఇది బ్లాడర్ లాగా పనిచేస్తుంది. అయితే, ఇలాంటప్పుడు మూడు నాలుగు గంటలకోసారి పైపు ద్వారా మూత్రాన్ని బయటికి తీయాలి. కొందరికి మూత్రనాళాన్ని పేగుకు కలిపిన తర్వాత శరీరం బయట స్టోమా లాగా సంచిని ఏర్పాటుచేస్తారు. మరో పద్ధతి పేగుతోనే కొత్త బ్లాడర్‌ను తయారుచేయడం



## లాభాలూ.. నష్టాలూ..

రోబో ఒక యంత్రం కాబట్టి దానికి మృదువైన కణజాలమేదో, గట్టిగా ఉన్నదేదో తెలియదు. కానీ, ఇందువల్ల పెద్దగా నష్టాలేమీ ఉండవు. ఇకపోతే ప్రస్తుతం కేవలం ఒకే కంపెనీ రోబో యంత్రాన్ని తయారుచేస్తున్నది. కాబట్టి ఖర్చు ఎక్కువ. ఇలాంటి వాటితో పోలిస్తే రోబోటిక్ సర్జరీతో కలిగే ప్రయోజనాలే ఎక్కువ.


కోత ఉండదు కాబట్టి ఇది మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ– అధిక రక్తస్రావం ఉండదు.

సర్జరీ తొందరగా అయిపోతుంది.

10 వంతులు ఎక్కువ మాగ్నిఫికేషన్ ఉంటుంది. అంటే చిన్నవి కూడా పదొంతులు ఎక్కువ పెద్దగా కనిపిస్తాయి.

చిన్న చిన్న నాడులు కూడా స్పష్టంగా కనిపిస్తాయి కాబట్టి పొరపాటున వాటిని కట్ చేయకుండా ఉంటారు.

ఇది పూర్తిగా రోగి భద్రతకు హామీ ఉన్న సర్జరీ. ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.



### ఏ సమస్యలకు...

ఓపెన్, లాపరోస్కోపీతో పోలిస్తే మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలకు రోబోటిక్ సర్జరీ ఉత్తమమైన పరిష్కారం. అవిప్రొస్టేట్ క్యాన్సర్ ప్రొస్టేట్ గ్రంథిలో సమస్యలు ఉన్నప్పుడు, ముఖ్యంగా క్యాన్సర్ ఉన్నప్పుడు దాన్ని తొలగించాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ ప్రొస్టెక్టమీ అంటారు.

లాపరోస్కోపీ ద్వారా ప్రొస్టేట్‌ను తీసేసినప్పుడు దాని చుట్టుపక్కలున్న చిన్న నాడులు సరిగా కనిపించవు. దీంతో అవి పొరపాటున తెగిపోయేందుకు అవకాశం ఉంది. అందువల్ల వంధ్యత్వం వస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ తొలగిపోయి, ప్రాణాపాయం లేకపోయినప్పటికీ వాళ్లు ఇంపొటెంట్ కావడం చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ సమస్య రాకుండా సర్జరీ చేయడం రోబోటిక్స్ ద్వారా సాధ్యమవుతుంది.

## రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ..

పుట్టుకతో మూత్రవిసర్జన వ్యవస్థలో ఏ లోపం ఉన్నా దాన్ని రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ ద్వారా సరిచేస్తారు. ఈ సమస్యలు పుట్టుకతోనే బయటపడవచ్చు. కొందరిలో పుట్టిన కొన్నాళ్ల తర్వాత బయటపడవచ్చు. మూత్రనాళంలో ఎక్కడ బ్లాక్ ఉన్నా ఈ సర్జరీ ద్వారా సరిచేస్తారు. అలాంటి


## అబ్‌స్ట్రక్టివ్ మెగాయురెటర్..

సర్జరీల్లో పైలోప్లాస్టీ ఒకటి. కొందరిలో పుట్టుకతోనే కిడ్నీ, మూత్రనాళం (యురెటర్) కలిసేచోట బ్లాక్ ఉంటుంది. దీన్ని పెల్విక్ యురేటర్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ అంటారు. ఈ సమస్య కొందరిలో పుట్టుకతోనే బయటపడితే, మరికొందరిలో కొన్నాళ్ల తర్వాత బయట పడుతుంది. ఈ బ్లాక్ తీసేయడానికి, బ్లాక్ భాగాన్ని కట్ చేసి, తిరిగి కుట్లు వేస్తారు. దీన్ని పైలోప్లాస్టీ సర్జరీ అంటారు. రోబోటిక్స్ ద్వారా ఈ సర్జరీ సులువు అవుతుంది.మూత్రనాళం కిడ్నీ నుంచి బయల్దేరి, బ్లాడర్ (మూత్రాశయం)లోకి వెళ్తుంది. ఇలా మూత్ర నాళం బ్లాడర్‌లో ప్రవేశించే చోట బ్లాక్ ఏర్పడితే కిడ్నీ డ్యామేజి అవుతుంది. ఇలాంటప్పుడు కూడా బ్లాక్ ఉన్న మూత్రనాళ భాగాన్ని కత్తిరించివేసి, మిగిలిన భాగాలను తిరిగి కుట్లువేసి అతికిస్తారు. రిఫ్లక్స్..మూత్రం కిడ్నీలో తయారై మూత్రనాళం ద్వారా బ్లాడర్‌లో ప్రవేశిస్తుంది. అక్కడినుంచి బయటికి వెళ్లిపోవడం సహజమైన ప్రక్రియ. కానీ, కొందరిలో పుట్టుకతో లోపం వల్ల మూత్రం బ్లాడర్ నుంచి బయటికి వెళ్లకుండా తిరిగి వెనక్కి కిడ్నీవైపు వెళ్లిపోతుంది. దీన్ని రిఫ్లక్స్ డిసీజ్ అంటారు. ఇలాంటప్పుడు మూత్రం కిడ్నీలోకి చేరి, ఇన్ఫెక్షన్ అవుతుంది. క్రమంగా కిడ్నీ దెబ్బతినవచ్చు. ఈ సమస్యకు కూడా

రోబోటిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ మంచి పరిష్కారం చూపిస్తుంది.

## కిడ్నీ ట్యూమర్లు..

పెద్ద పెద్ద ట్యూమర్లు ఉంటే కొన్ని సందర్భాల్లో కిడ్నీ మొత్తాన్నీ తీసేయాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ నెఫ్రెక్టమీ అంటారు. కానీ, చిన్న సైజు ట్యూమర్లు ఉన్నప్పుడు కణితి వరకు మాత్రమే తీసేసి, మిగిలిన కిడ్నీని కాపాడవచ్చు. దీన్ని పార్షియల్ నెఫ్రెక్టమీ అంటారు. ఓపెన్, లాపరోస్కోపీ, రోబోటిక్ సర్జరీలన్నిటి ద్వారా కూడా పార్షియల్ నెఫ్రెక్టమీ చేయొచ్చు. కానీ రోబోటిక్స్ ద్వారా సమర్థంగా చేయవచ్చు. ట్యూమర్ తీసేసేటప్పుడు కిడ్నీని కట్ చేయాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు రక్తం ఎక్కువగా పోతుంది. ఇది అరగంట కన్నా ఎక్కువ సేపు కిడ్నీ దెబ్బతింటుంది. లాపరోస్కోపీలో ఇది కష్టం అవుతుంది. అదే రోబో ద్వారా కిడ్నీ కత్తిరించడం, కుట్లు వేయడం తొందరగా అయిపో తాయి. కాబట్టి అధిక రక్తస్రావం ఉండదు. కిడ్నీ దెబ్బతినేందుకు ఆస్కారం ఉండదు.



## ఓపెన్‌తో చిక్కులు..

ఓపెన్ సర్జరీ విధానంలో కిడ్నీలు, ఇతర మూత్రవ్యవస్థ అవయవాలను చూడాలంటే కూడా పెద్ద కోత తప్పనిసరి. ఇందుకోసం 15 నుంచి 20 సెం.మీ. కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల నొప్పి తీవ్రం గా ఉండేది. నొప్పి తగ్గడానికి పెయిన్ కిల్లర్లు ఇచ్చేవాళ్లు. ఈ మాత్రల వల్ల దుష్ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉండేది. పైగా కోత పెట్టి ఓపెన్ చేస్తారు కాబట్టి శస్త్రచికిత్స సమయంలో రక్తం ఎక్కువగా పోతు ంది. దీంతో రోగి కోలుకోవడానికి ఎక్కువ కాలం పట్టేది. హాస్పిటల్‌లోనే 10 రోజులు ఉండాల్సి వచ్చేది. కోలుకోవడానికి 15 నుంచి 20 రోజుల సమయం పట్టేది. ఆపరేషన్ సమయంలో పెట్టిన గాటు గాయంగా మారే ప్రమాదమూ ఉండేది. ఇది తొందరగా మానకపోతే ఇన్ఫెక్షన్లు వచ్చేవి. అంతేకాదు హెర్నియా లాంటి సమస్యలు కూడా ఎదురయ్యేవి. అప్పుడు సమస్య మరింత

## గైనిక్ సర్జరీల తర్వాత..

జటిలంగా మారేది.?

కొన్నిసార్లు స్త్రీ సంబంధ సమస్యలు ఉన్నప్పుడు చేసిన గైనిక్ సర్జరీల వల్ల ఫిస్టులా ఏర్పడి దాన్ని తొలగించాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు రోబోటిక్ సర్జరీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఉదాహరణకు హిస్టరెక్టమీ, ఫైబ్రాయిడ్స్ లాంటి సర్జరీల తర్వాత బ్లాడర్ డ్యామేజి అయ్యేందుకు అవకాశం ఉంటుంది. బ్లాడర్‌కు, వైజైనాకు మధ్యలో ఫిస్టులా ఏర్పడవచ్చు. దీన్ని వెసైకో వైజైనల్ ఫిస్టులా అంటారు. ఈ సమస్య ఉన్నప్పుడు మూత్రం ఎప్పుడూ లీక్ అవుతూనే ఉంటుంది. ప్యాడ్స్ పెట్టుకోవాల్సి వస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన సమస్య. రోబో ద్వారా ఫిస్టులాను కత్తిరించి, మిగిలిన భాగాన్ని జాయింట్ చేస్తారు. దాంతో మూత్రం లీక్ సమస్య పోతుంది. యురెటిరో వైజైనల్ ఫిస్టులా ఉన్నప్పుడు కూడా ఫిస్టులా కత్తిరించేసి, మూత్రనాళాన్ని మూత్రాశయానికి అటాచ్ చేస్తారు. గైనకాలజికల్ క్యాన్సర్లు ఉన్నప్పుడు, రెక్టల్ క్యాన్సర్ ఉన్నప్పుడు కూడా రోబోటిక్ సర్జరీ మంచి ఫలితాన్ని ఇస్తుంది.

## ఏసిపి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన యాదవ సంఘం



ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 14(అక్షరం న్యూస్) పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన యాదవ సంఘం నాయకులు ఓదెల మండలంలోనిబయమ్మపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా యాదవ్ సంఘ%శీ% మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాట్లాడుతూ ఏసిపి గజ్జి కృష్ణ కృష్ణ యాదవ్ ఎంతో మృధుస్వభావి మంచి మనసున్న మహారాజు తను ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఇంకా ఉన్నత పదవులు ఆవరోదించాలని తనకు శ్రీ భ్రమరాంబకు మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు ఈ కార్యక్రమంలో యాదవసంగం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాజీ సర్పంచ్ తెలుసురి కొమురయ్య యాదవ్ యాదవ సంఘం నాయకులు గాలి రాజు యాదవ్ మద్దూరి కుమార్ యాదవ్ బండారి శ్రీను యాదవ్ రసాల అశోక్ యాదవ్ తోకల మహేందర్ యాదవ్ మద్దూరి గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని చౌరస్తాలో మాస్ క్యాండిల్ ర్యాలీ






రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గురువారం రాత్రి గోదావరిఖని చౌరస్తాలో మాస్ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

ప్రజలు స్వచ్ఛమైన, న్యాయసమ్మతమైన ఎన్నికల కోసం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు."ఓటు చోర్ %-% గద్దె చోడ్, ఓట్ల దొంగలు %-% గద్దె దిగండి" అంటూ నినాదాలు వినిపించాయి.ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే క్రమంలో ఐక్యంగా నిలిచారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల ఓటు పవిత్రమైనది. దాన్ని దోచుకునే వారికి రాజకీయాల్లో స్థానం ఉండకూడదు" అని అన్నారు.ర్యాలీ సమయంలో పాల్గొనేవారు కొవ్వొత్తులు వెలిగిస్తూ, ప్రజాస్వామ్యం కోసం, పారదర్శకమైన ఎన్నికల కోసం తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ మహంకాళి స్వామి పెద్దల్లి ప్రకాష్ సుదర్శన్ కొప్పుల శంకర్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 14(అక్షరం న్యూస్) కుల బాంధవుడికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ గా నియమితులైన చీకట్ల ముండయ్యను ఓదెల గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానం చేశారు చైర్మన్ కోసం కృషిచేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు కి పద్మశాలి కుల బాంధవులు కృతజ్ఞతలు తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పునపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం మరియు మెరుగు భీష్మాచారి క్యాతం వెంకటేశ్వర్లు రాజేంద్రప్రసాద్ శ్రీనివాస్ తాటికొండ రామచంద్రం క్యాతం సత్యనారాయణ మరియు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కుందనపల్లి అర్బన్ పార్క్‌లో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ప్రారంభం






జ్యోతినగర్ ఎన్టిపిసి ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

అంతర్గం మండలంలోని కుందనపల్లి అర్బన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ను గురువారం రాత్రి రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు. 36.332 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ కార్యాలయం ద్వారా అటవీ శాఖ సిబ్బంది పనితీరుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని, పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణ, జీవవైవిధ్య కాపాడే కృషిలో మరింత సమర్థత సాధించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రకృతి సంపదను కాపాడటం కూడా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రంలో పర్యావరణ అభివృద్ధికి, పచ్చదనం పెంపుకి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. అటవీ శాఖ సిబ్బంది కృషి, సమర్పణను అభినందించారు.

కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి**



జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ ఆగస్టు 15 శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజున స్వాములకు భిక్ష ఏర్పాటు చేశామని తెలిపారు. హుజరాబాద్ నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేవేసే దిశగా నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ ప్రణవ్ బాబు పని చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి మంత్రి కోటాలో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు అనుభవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ దొంత రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న వీరన్న, పొనగంటి సారంగం, దేవస్థానం డైరెక్టర్ మర్రి రామిరెడ్డి, దాడి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజు, పంజాల అజయ్, దేవుని, ఆరేపల్లి సంపత్, మైస మహేందర్, వినయ్, శివకృష్ణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు..



హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 14(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ పట్టణంలోని కృష్ణవేణి మాంటిస్సోరి హై స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా కృష్ణుడు,గోపికల వేషాధారణలో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ కృష్ణుడి



జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపే ఈ పండుగ భక్తి మార్గాన్ని, ధర్మ మార్గాన్ని , ఆయన జీవన తత్వాన్ని బోధిస్తుందని తెలిపారు. ధర్మం కోసం కట్టుబడటం, ధర్మ మార్గంలో ముందుకెళ్లడం నేటి సమాజానికి అత్యంత ముఖ్యమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రైతుల గొంతుకగా నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుని ఖండిస్తున్నాం.

**ఆకినపల్లి ప్రవీణ్ స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి**



హుజురాబాద్ :-రైతుల గొంతుకగా నిలిచిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని స్వేరోస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ స్వేరో అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులకు పోడు భూములకి పట్టాలు ఇస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ ప్రజలకి పోడు భూముల పట్టాలు వెంటనే ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఇతర నాయకులని అక్రమంగా అరెస్టు చేస్తూ, ఓటేసి గెలిపించిన రైతుల చేతులకి సంకెళ్లు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని బిఆర్ఎస్ నాయకులు వెంటనే విడుదల చేయాలని స్వేరోస్ ఇంటర్నేషనల్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్ట్ కు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం అడ్డుకున్న పోలీసులు



ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 14(అక్షరం న్యూస్) పోడు రైతులకు అండగా నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ అరెస్ట్ చేయడం ఆమానుషమని దానికి నిరసనగా కనగర్తి గ్రామంలో బండ నిఖిల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన నాయకులను అడ్డుకొని దిష్టిబొమ్మను తగలపెట్టకుండా అడ్డుకున్న పోలీసులు ఈ సందర్భంగా బండ నిఖిల్ మాట్లాడుతూ కాగజ్నగర్లో పోడు భూముల రైతులకు అండగా ఉండడం తప్పు అని నిలదీశారు రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కలకు ఉన్నదని ఆ నిబంధనలు హక్కులను కాలరాస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బండ నిఖిల్ తో పాటు బీరం రవి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఆటో బోల్తా.... విద్యార్థి మృతి






కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 14 (అక్షర న్యూస్)

స్కూల్‌కు వెళ్లి వస్తున్న విద్యార్థి ప్రాణం తీసిందో ఆటో. ఉదయం హ్యాపీగా ఇంటి నుంచి బయలుదేరిన బాలుడు.. సాయంత్రం శవంగా ఇంటికి తిరిగివచ్చాడు. ఈ విషాద ఘటన కరీంనగర్ జిల్లాలో జరిగింది. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ప్రవేట్ పాఠశాల పిల్లలను తీసుకెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడ్డటంతోఈ దుర్ఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటో మన్నెంపెల్లి శివారులో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాంపల్లి హర్షవర్ధన్( 9 )అనే విద్యార్థి మృతి చెందగా మరో 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను గ్రామస్తులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలిచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి

**పరిష్కరించాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్**



వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

# అతి చిన్న పెన్సిల్ గ్రాఫైట్ పై భారత జాతీయ జెండా చెక్కిన సూక్ష్మ కళాకారుడు








ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 14(అక్షరం న్యూస్) 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ అతి చిన్న పెన్సిల్ తో గ్రా ఫైట్ పై 4 మిల్లీమీటర్ల ఎత్తు రెండు మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను చెక్కి అపర పరిచిన సూక్ష్మ కళాకారుడు రజనీకాంత్

ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజినీకాంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 4 మిల్లీమీటర్ల ఎత్తు 2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను సుమారు గంట పాటు శ్రమించి తయారు చేశారు.

అదేవిధంగా చాక్ పీస్ పై కూడా 7 మిల్లీమీటర్ల ఎత్తు 5 ఎం వెడల్పు ఉన్నటువంటి భారతీయ జాతీయ జెండాను సుమారు గంట పది నిమిషాల పాటు చెక్కి త్రివర్ణ రంగులు అద్దారు. చాక్ పీసులపై హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను 6 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పుతో సుమారు 45 నిమిషాల పాటు స్తంభించి గుండు పిన్ను సహాయంతో చెక్కి భారత ప్రజలకు తన సూక్ష్మకళ ద్వారా 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ ఇంతకుముందు చాక్ పీస్ పై భారత జాతీయ గీతం జనగణమన 278 అక్షరాలను, జాతీయ గేయం వందేమాతరం 284 ఆంగ్ల అక్షరాలను చాక్ పీస్ మరియు బియ్యపు గింజల పై రాశారు. అదేవిధంగా 1.5 సెంటీమీటర్ ఎత్తు ఉన్న చాక్ పీస్ లపై 78 భారత జాతీయ జెండాలను తయారు చేశాడు. అదేవిధంగా ఒకే చాక్ పీసు పై రెండు మిల్లీమీటర్ల ఎత్తులో 78 త్రివర్ణ పథకాలను చెక్కారు. ఇతని ప్రతిభ చూసి గుగులవారు గూగుల్ వికీపీడియాలో రజనీకాంత్ పూర్తి సమాచారం పొందుపరిచారు. ఈ పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండాను ప్రపంచంలోని వివిధ బుక్ ఆఫ్ రికార్డులకు ప్రతిపాదనలు పంపినట్లు రజనీకాంత్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్..





- పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ..
- పండగలా గృహ ప్రవేశ వేడుకలు.
- నియోజకవర్గంలోనే మొట్ట మొదటి ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్.

ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి చూపించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 14 / అక్షరం న్యూస్ - :

దేశ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కొత్త గూడెం కార్పొరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

స్వాతంత్ర్య దినోత్సవం అంటే జెండా ఆవిష్కరణ మాత్రమే కాదని, బానిస సంకెళ్ళు తెంచడానికి మన పూర్వీకులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, నీతి గా నిజాయితీ గా దేశ అభివృద్ధి కోసం కృషి చేసే సంకల్పం చేసుకోవడమని ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశ సార్వభౌమత్వం సమగ్రత కులమతాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా జీవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని చేసిన ప్రసంగాలు, సాముస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సారేజహ్నా సే అచ్ఛా హిందుస్తాన్ హమార అంటూ చిన్న పిల్లలు చేసిన నృత్య ప్రదర్శన అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానా అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు లక్ష్మీ ప్రసన్న, శిరీషా , నీలా, నసురత్, సల్మా, సరస్వతి, విజయలక్ష్మి, నాజీయా, సుహాన, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తి రైతు కూతురుకు పుస్తె మెట్టెలు బహుకరణ




ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 14(అక్షరం న్యూస్) పాల రైతు కూతురుకు కళ్యాణమస్తు పథకం ద్వారా పుస్తె మట్టెలు అందించిన కరీంనగర్ పాల డైరీ

ఈ సందర్భంగా ఓదెల మండలంలోని చానకొండ గ్రామానికి చెందిన పాల ఉత్పత్తి రైతు మార్క శ్రీనివాస్ మంజుల కుమార్తె మానస వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో కల్యాణమస్తు పథకం ద్వారా వధువుకు పుస్తే మట్టెలు డైరీ మేనేజర్ మూస్క అంజిరెడ్డి మరియు సూపర్వైజర్ సిరిసెట్టి రంజిత్ కుమార్ ల చేతుల మీదుగా వధువుకు బహుకరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి పాల ఉత్పత్తి రైతులకు కల్యాణమస్తు పథకం ద్వారా ఆడపిల్లలకు పుస్తెమెట్టలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ ముస్కా అంజిరెడ్డి తో పాటు సూపర్వైజర్ సిరిసిటీ రంజిత్ కుమార్ సంస్థ అధ్యక్షుడు కోదాడ సుబ్బారావు మరియు పాలా ఉత్పత్తిదారులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు

## మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహణ

మద్నూర్ / ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )



జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పుట్టిన వేడుకలు పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున షిండే పుట్టిన వేడుకల సందర్భంగా పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మద్నూర్ మండల బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే షిండే కు కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందించి పుట్టిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గ కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరి పుట్టిన వేడుకలలో పాల్గొన్నారు. కార్యకర్తలు సామజిక సేవాలా ద్వారా పుట్టిన వేడుకలు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కు కార్యకర్తలు, జుక్కల్ నియోజక వర్గం ప్రజలు సోషల్ మీడియా, వాట్సాఫ్, చరవాణి ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందజేత



మద్నూర్ / ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కెంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణి చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కాంతారావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. మండల అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా రోగస్థులకు మెరుగైన వైద్యం కోసం కొండంత వారికి మనోధైర్యం కలుగుతుందని తెలిపారు. అనారోగ్యం లో ఉండి మెరుగైన వైద్యం కోసం ప్రవేటు ఆసుపత్రులలో వైద్యం కోసం ఖర్చు చేస్తున్న నిధులలో బాధితులకు మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి ముఖ్యమంత్రి సహాయ నిది నిధులు మంజూరు చేసి వారికి చెక్కుల రూపంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు (స్వామి ) రచ్చ కుషాల్, రమేష్, కొండవార్ గంగాధర్, తైదల్వార్ రాజు, మాజీ ఎంపీటీసీ బాలాజీ పటేల్, మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్, మాదరావు పటేల్, దిగంబర్ మేస్త్రి, సాయి బాబా కామట్ వార్, తదితరులు పాల్గొన్నారు.

## కుసుంబాయి తండాలో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 14: మండలంలోని కుసుంబాయితండాలో పశు సంపద, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని కోరుకుంటూతండావాసులు ఘనంగా తీజ్ పండుగ జరుపుకున్నారు. గురువారం డప్పు చప్పుళ్లతో గిరిజన మహిళలు సాంప్రదాయ పద్ధ తిలో నవదాన్యాలు నెత్తిన పెట్టుకొని తండా సమీపంలోని పచ్చిక బీడులోకి వెళ్లారు. అక్కడ సీత్లా మాతను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని సీతా మాతను మొక్కుకున్నారు. ఈ సం దర్భంగా యువతీ యువకులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ శ్రీను నాయక్ గీత ,స్వాతి,సుష్మిత,అనుష, సంజన,రజిత,అక్షయ,తదితరులు పాల్గొన్నారు.

# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

**నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం**




'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్




బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగస్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానా యికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.

# సింగరేణి పరిరక్షణ కోసం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ మహాధర్నా

**మెమోరాండం సమర్పణ.**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ - :

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్, ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జే.వి.ఆర్. ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ అన్ని మైన్స్, మరియు డిపార్ట్మెంట్ల కార్మికుల తో మహా ధర్నాను విజయవం తంగా నిర్వహించారు.సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం పోరాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి %ఁ% నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు, ఈ మహా ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్న కార్మికులు, జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేస్తూ, తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించా రు, అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజుకు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది ముఖ్య డిమాండ్లు 31 జూలై మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలి, యూ జి నుండి అనారోగ్యం తో అన్ఫిట్ అయిన కార్మికులకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలి,హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేర్చాలి.పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు అధికారులు పొందిన విధంగా కార్మికులకూ వర్తింపజేయాలి,భూగర్భ గనుల ప్రారంభాన్ని భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వెంటనే చేపట్టాలి,సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశా లను మళ్లీ ప్రారంభించాలి,పాత క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్లు నిర్మించాలి,ప్రస్తుత బదిలీ విధానాన్ని రద్దు చేయాలి, నూతన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలి,

ఆసుపత్రుల్లో నాణ్యమైన మందులు, డాక్టర్లు, సిబ్బంది నియమించాలి,35% లాభాల వాటా ను వెంటనే ప్రకటించాలి,మారుపేర్ల సమస్య ను పరిష్కరించాలి ,డిస్మిస్ అయిన కార్మికుల కు మరో అవకాశం ఇవ్వాలి,విజిలెన్స్ పెండిం గ్ కేసులపై లోక్ అదాలత్నిర్వహించాలి, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సదుపాయా లు టాయిలెట్లు,రెస్టురూంస్ మొదలైనవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు, ఫిట్ కార్యదర్శిలు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్,టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొని ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ.




భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ - : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన లైబ్రరీ హల్ లో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశం లో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ చేతుల మీదుగా బార్ అసోసియేషన్ సభ్యులు అందరికి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదుల వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంజూరు అయిన ఈ కార్డు ద్వారా ఒక్కొక్క న్యాయవాది, తనతో పాటు తన కుటుంబ సభ్యులకు సంవత్సరానికి రెండు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం పోందుతారని లక్కినేని సత్యనారాయణ తెలిపారు. ఈ రెండు లక్షల రూపాయల పరిధిని ఐదు లక్షలకు పెంచాలని లక్కినేని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపా అధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి, సీనియర్ న్యాయవాదులు యం.ఏ.రజాక్, ఏపూరి బాబురావు, పోసాని రాధాకృష్ణమూర్తి, జంగాల పద్మనాభరావు, ఆడపాల మహాలక్ష్మి, రేపాక మనోరమా, మల్లేల ఉషారాణి, యస్. భానుప్రియ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, ఉప్పుశెట్టి సునీల్, డి.సామంత్, యోగ్ర కామేష్, సంకుబాపన అనుదీప్, వడ్లకొండ హరి ప్రసాద్, అంకుష్ పాష, దేవేంద్ర వర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు వెంటనే పెంచాలి

**ఆగస్టు 22 ఛలో ప్రజా భవన్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన నాయకులు.**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు.**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ -

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 43 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి అడ్డాలలో పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి ,షేక్ షావలి, కందగట్ల సురేందర్ ,దొడ్డ రవి, కే సత్య, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!

భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హెటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

- ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియ చేయాలి
- రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు





న్యూఢిల్లీ,ఆగస్ట్14అక్షరం న్యూస్ – :

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు– చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి–ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951–52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు– చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహ్వలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# ట్రంప్ సుంకాలకు కారణాలు అనేకం

- కేవలం రష్యాతో చమురు బేరం మాత్రే కాదు
- విశ్లేషకుల లోతైన అంచనా



న్యూఢిల్లీ,ఆగస్ట్14(అక్షరం న్యూస్ – :

ట్రంప్ భారీ సుంకాల విధింపు వెనక అనేకానేక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. కేవలం రష్యా (నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారనడానికి లేదంటున్నారు. ఇదొకకారణం మాత్రమేనని, అలాంటివి ఎన్నో ఇప్పుడు ఆన ముందుకేసుకుని ఉన్నారని అంటున్నారు. ట్రంప్ సుంకాల విధింపుపై భారత మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్– పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణలో ఎవరి ప్రమేయం లేదని న్యూదిల్లీ పేర్కొనడంతోనే సుంకాలు విధించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో ట్రంప్ పదేపదే పెద్దన్న పాత్ర పోషించినట్లు ప్రకటించుకున్నారు. అయితే భారత్ దీనిని ఖండించింది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి కారణంగా ఆయన చూపాలరు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయని

తెలిపారు. బ్రిక్స్ కూటమిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది. ఈ కూటమి అమెరికాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు– డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించాలనే లక్ష్యంతో ఉందని ఆయన భావిస్తున్నారు. ఇది ఆయనకు నచ్చని అంశం. మరొకటి.. ఉద్రిక్తతల తర్వాత భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇది తానే చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకున్నారు. అయితే, కాల్పుల విరమణ చర్చల్లో మూడో దేశ ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. దీనిపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ ట్రంప్ ప్రమేయాన్ని గుర్తించడంతో పాటు–.. నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ ప్రతిపాదనలు కూడా చేసింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో భారత వైఖరిని కూడా పలువురు ప్రశంసించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై అమెరికా ఒత్తిళ్లకు లొంగకపోవడం సరైన చర్యేనని అంటున్నారు. ఇకపోతే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి.

# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

న్యూఢిల్లీ,ఆగస్ట్14అక్షరం న్యూస్ – :

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది.



లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే

ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుంటూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది.

అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదాస్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

- దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ
- విదేశీ పెట్టుబడుల ఆకర్శణకుప్రత్యేక కార్యాచరణ

ఇస్లామాబాద్,ఆగస్ట్14అక్షరం న్యూస్ – :

ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్–బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం

చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని

అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి–బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్–స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థ్యం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

# 16ననే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

పండితుల నిర్ణయం

తిరుమల,ఆగస్ట్14అక్షరం న్యూస్ – :శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా – లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగష్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగష్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగష్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609